ముస్సిపాలిటీకి ఆదాయ మార్గాలు పెంచాలి

మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్‌కు మహబూబాబాద్ చైర్మన్ వినతి

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : మహబూబాబాద్ మున్సిపాలిటీకి ఆదాయ మార్గాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి కోరారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ శ్రీదేవిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆరు నెలలుగా నిధుల కొరతతో వర్కర్లకు వేతనాలు, కరెంట్‌చార్జీలు, నీటిసరఫరా నిర్వహణ, తదితరాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని శివారు కాలనీల్లో ప్రభుత్వ భూముల్లో నివాసాలు వేసుకుని ఉంటున్న వారికి అన్ని వసతులు కల్పిస్తున్నామని, వాటికి ఇంటి నంబర్లు కేటాయించక పోవటంతో ఆస్తి పన్నులు, నల్లా పన్నులు వసూలు చేయలేకపోతున్నామని, ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారికి సైతం ఇంటి నంబర్లు మంజూరు చేసేలా అనుమతి ఇస్తే మున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ఆయా గృహాలకు విద్యుత్ సరఫరా అందించటం కూడా ఇబ్బంది కరంగా ఉందని, ఈ సమస్యల పరిష్కరించాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న పాల్గొన్నారు.

రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : ఆశా వర్కర్లకు రూ.18వేలు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మురళీధర్‌కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆయన మాటాడుతూ ఆశావర్కర్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మరిచిపోయిందని, ఆశా వర్కర్లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని అన్నారు. కాగా, మంగళవారం మండల కేంద్రం నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించే పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచారు. సుజిత, నిర్మల, హేమలత, కాళేశ్వరి, మల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డు పక్కన కారు బోల్తా

పెళ్లి కొడుక్కు త్రుటిలో తప్పిన ప్రమాదం

నెల్లికుదురు, జనవరి 20: కారు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా కొట్టగా, అందులోని పెళ్లి కొడుక్కు త్రుటిలో ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పార్వతమ్మగూడెంలో ఓ ఫంక్షన్ హాల్‌లో సోమవారం వివాహ వేడుకకు మహబూబాబాద్ నుంచి పెళ్లికొడుకుతోపాటు మరో ముగ్గురు కారులో వస్తున్నారు. ఫంక్షన్‌హాల్ సమీపంలో కారు టైర్ పగిలి అదుపు తప్పి రోడ్డు పక్కన చెట్లలోకి దూసుకెళ్లి బోల్తా కొట్టింది. అందులో ఉన్న ఓ వ్యక్తికి స్వల్పగాయాలయ్యాయి. పెండ్లి కొడుకుతోపాటు మిగతా ఇద్దరికి తృటిలో ప్రమాదం తప్పింది. వీరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

తూము మరమ్మతులు చేయాలి

ఇనుగుర్తి, జనవరి 20: మండల కేంద్రంలోని గుంటిచెరువు రెండో తూము మరమ్మతులు చేయాలని రైతులు అధికారులను కోరుతున్నారు. గత వర్షాకాలంలో తూము గేటు పాడైపోగా పూర్తిగా మట్టితో పూడ్చేశారు. ప్రస్తుతం యాసంగి పంటలకు నీరు అందకపోవడంతో సోమవారం రైతులు తూములోని మట్టిని తొలిగించి తాత్కాలికంగా పొలాలకు నీటిని విడుదల చేశారు. అధికారులు స్పందించి తూముకు గేటు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. రైతులు గుగులోత్ నరేందర్, బారి రాజు, మాలోత్ బాలు, రమేశ్, మాలి లింగయ్య, ఉర్సు సోమయ్య, రవి, సందీప్, రాజు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

మరిపెడ, జనవరి 20: అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతిగా ఉల్లేపల్లి జట్టుకు రూ.10,015, ద్వితీయ బహుమతిగా గిరిపురం జట్టుకు రూ.5,016, తృతీయ బహుమతిగా బంగ్లా టీమ్‌కు 2,016 అందించారు. బీఆర్ఎస్ నాయకుడు పీవీఆర్ఎన్ శాస్త్రి, సోమ మాధవి, మాదారపు పరశురాములు, సోమ శ్రీనివాస్, పట్ల మల్లయ్య, ఆర్గనైజర్లు రమేశ్, సురేందర్, రామకృష్ణ, ప్రసాద్, మహేందర్, ఉపేందర్, రాంబాబు, శ్రీకాంత్, నవీన్, గణేశ్, వంశీ పాల్గొన్నారు.

సొంతఖర్చుతో పారిశుధ్య పనులు

కురవి, జనవరి 20: గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వానంగా తయారైంది. మారుమూల తండాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. తాళ్లసంకీస శివారు బీల్యా తండాలో పట్టించుకునే వారు లేకపోవడంతో ముళ్లచెట్లు పెరిగి దోమలు పెరిగాయి. దీంతో తండాకు చెందిన యువకుడు వాంకుడోత్ సుమన్ సొంత ఖర్చులతో డోజర్ సాయంతో పారిశుధ్య పనులు చేపట్టాడు. సోమవారం తండా మొత్తం రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెత్తచెదారాన్ని తొలగించాడు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

గార్ల, జనవరి 20: ముల్కనూర్ జడ్పీ హైస్కూల్‌లోని 13 మంది పదో తరగతి విద్యార్థులకు కౌసల్య లక్ష్మణ్ ఫౌండేషన్ సభ్యులు సోమవారం స్టడీ మెటీరియల్ అందజేశారు. హెచ్‌ఎం శ్రీనివాస్, స్ఫూర్తి ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి మేకల కృష్ణయ్య, ఉపాధ్యాయులు సుబ్బారావు, మంగయ్య, వెంకన్న, కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- మరిపెడలో అభివృద్ధి పనుల పరిశీలన

మరిపెడ: పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మరిపెడ, జనవరి 20: మున్సిపాలిటీ పరిధిలో చేపట్టే పనులు, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో అభివృద్ధి పనులు నాణ్యతగా చేయాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో రామవిలాస్‌బజారు, శివాలయం బజారు, సేవానగర్, పార్కుల్లో చేపట్టే పనుల్లో వేగం పెంచాలని, అందుకు ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ వసతిగృహాల్లో కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్ సైదులు, మున్సిపాల్ కమిషనర్ కె.నరేష్‌రెడ్డి, ప్రత్యేక అధికారి కిరణ్‌కుమార్, ఏఈ దివ్య పాల్గొన్నారు.

గ్రామ సభలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి

మహబూబాబాద్ రూరల్: నాలుగు సంక్షేమ పథకాల అమల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం కలెక్టర్ ప్రధాన సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. మంగళవారం నుంచి ఈనెల 24 వరకు గ్రామసభలు నిర్వహించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. సమయపాలన పాటిస్తూ ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామసభలకు ఫ్లెక్సీలు, మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలన్నారు. అన్ని జీపీల్లో అర్హులైన జాబితా నోటీస్ బోర్డులో ఉంచాలని, ఫిర్యాదు కోసం రిజిష్టర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ, జడ్పీ సీఈవో పురుషోత్తం, మధుసూదన్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

రఘునందన్‌రెడ్డి

దంతాలపల్లి, జనవరి 20: అనారోగ్యంతో మాజీ సర్పంచ్ సోమవారం మృతిచెందారు. మండల కేంద్రానికి చెందిన నాయిని రఘునందన్‌రెడ్డి(90) 1991-96 కాలంలో సర్పంచ్‌గా పనిచేశారు. ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ మృతిచెందారు. ఆయన బీఆర్ఎస్ పార్టీలో వివిధ పదవుల్లో కొనసాగారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : ట్రాఫిక్ రూల్స్‌ను ప్రతి ఒక్కరూ బాధ్యతయుతంగా పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి జయపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ఏకశిలా ఏంజెల్స్ హైస్కూల్‌లో రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని స్కూల్ బస్సుడ్రైవర్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫస్ట్ ఎయిడ్ చేయడం, ఫైర్ సేఫ్టీపై వారికి ఆయన అవగాహన కల్పించారు. జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించటం, ట్రాఫిక్ సిగ్నల్స్, వాహనాల ఓవర్‌టేక్, ప్రమాదాల నివారణపై వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన ఎస్టీ సెల్ నాయకుడు


కేటీఆర్‌కు అయ్యప్ప ప్రసాదాన్ని అందజేస్తున్న రామచంద్రూనాయక్

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను సోమవారం హైదరాబాద్ తెలంగాణ భవనంలో బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగులోత్ రామచంద్రూ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. శబరిమలై అయ్యప్ప స్వాముల ప్రసాదాన్ని కేటీఆర్‌కు అందించారు. శుభాకాంక్షలు తెలిపి కేటీఆర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఇనుగుర్తి, జనవరి 20: మండలంలోని కోమటిపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధానకార్యదర్శి నీలం వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటానికి సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.34,200 ఆర్థికసాయం అందజేశారు. కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి టీచర్ల నిరసన

మరిపెడ: నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

డోర్నకల్ : కన్నెగుండ్ల జడ్పీ స్కూల్‌లో..

కురవి: నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

నమస్తే నెట్‌వర్క్, జనవరి 20: రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ హైస్కూల్ హెచ్‌ఎం కంబాలపల్లి రాములుపై కొందరు పాఠశాలలోకి చొరబడి దాడి చేయడంపై జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులు సోమవారం భోజన విరామంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ మండలం పర్వతగిరి హైస్కూల్‌లో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బానోత్ హరినాయక్, ఉపాధ్యాయులు ప్రేమ్ కుమార్, ప్రభాకర్, రవికుమార్, శ్రీనివాస్, ఉమా రాధిక, శ్రీలత, గార్ల హైస్కూల్‌లో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు యాదగిరి, మండల ప్రధాన కార్యదర్శి బాలాజీ, మరిపెడ మండలం సీతారాంపురం పాఠశాలలో హెచ్‌ఎం గుగులోత్ అర్జున్‌నాయక్, ఉపాధ్యాయులు మంగీలాల్, సందీప్, కవిత, ఆదిలక్ష్మి, సారిక, డోర్నకల్ మండలం కన్నెగుండ్ల జడ్పీహెచ్‌ఎస్‌లో ఎంఈవో అంగోత్ లక్ష్మా, రాజేశ్వర్, వెంకట్రామ నర్సయ్య, నాగమణి, దంతాలపల్లి మండలం బొడ్లాడ పాఠశాలలో రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, మోతీలాల్, పావని, రుద్రమరాజు, రామ్మూర్తి, నెల్లికుదురు మండలం నర్సింహులగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో టీపీటీఎఫ్ టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షురాలు పద్మావతి, శ్రీనివాస్, సుకన్య, హరినాథ్, సయ్యద్, మమత, వీరేందర్, కురవి, సీరోలు మండలాల్లోని పాఠశాలల్లో టీపీటీఎఫ్, యూటీఎఫ్ నాయకులు బలష్టి రమేశ్, షేక్ యాకూబ్ పాల్గొన్నారు.

బోగస్ ఓటర్లను తొలగించాలి


ఎస్పీవోకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గూడూరు, జనవరి 20: బోగస్ ఓటర్లను తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్న డిమాండ్ చేశారు. మేరకు తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన నాయకులు ఇతర గ్రామాల్లోని వ్యక్తుల ఓట్లను గూడూరులో నమోదు చేయిస్తున్నారని, ఆరు నెలలుగా గ్రామంలో నివాసం ఉన్న వారిని పరిశీలించి ఓటరుగా నమోదు చేయాలనే నిబంధనను తుంగలో తొక్కారని ఆరోపించారు. బీఎల్ఓ కూడా దరఖాస్తులు పరిశీలించకుండానే అప్రూవల్‌కు పంపిస్తున్నారని, చనిపోయిన ఓటర్ల పేర్లు, పేరు మార్పిడితో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు, ఒకే వ్యక్తికి ఇతర గ్రామాల్లో ఓట్లు ఉన్నాయని, వీటిని అధికారులు పరిశీలించి తొలగించాలన్నారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మాజీ సభ్యుడు ఎండీ రహీం, నాయకులు సంపంగి రాములు, ఎడ్ల రమేశ్, భూక్య సురేష్, రాజారాం, బత్తుల యాదగిరి, దోమ వెంకన్న, వాంకుడోత్ వెంకన్న పాల్గొన్నారు.

కత్తితో దాడి.. నిందితుడి అరెస్ట్

తొర్రూరు, జనవరి 20: కత్తితో దాడి ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్సై జీ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. నాంచారిమడూర్‌కు చెందిన మంద యాకమల్లుపై ఆదివారం పెద్దవంగర మండలం కొరిపల్లికి చెందిన ఎడ్ల చిరంజీవి కత్తితో దాడి చేశాడు. చిరంజీవిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ


కార్మికులకు దుస్తులు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న, దాత తవ్వ వెంకటరెడ్డి వరలక్ష్మి

డోర్నకల్, జనవరి 20: మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు తవ్వ వెంకటరెడ్డి, వరలక్ష్మి దంపతులు సోమవారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి చేతులమీదుగా 42మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం భోజనం ఏర్పాటు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్లు పోటు జనార్ధన్, అశోక్, వీరన్న, బీఆర్ఎస్ నాయకులు కొత్త వీరన్న, తేజావత్ రమేశ్ , కాలా యశోధర్‌జైన్, కాంగ్రెస్ నాయకుడు మాదా శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు రాజోలు విద్యార్థి


విద్యార్థి శివను అభినందిస్తున్న టీచర్లు

కురవి, జనవరి 20: హైదరాబాద్‌లో రాష్ట్ర సోషల్ టీచర్స్ ఫోరం ఈనెల 21వ తేదీ నుంచి నిర్వహించే రాష్ట్రస్థాయి సోషల్ సబ్జెక్ట్ టాలెంట్ టెస్టులో మండలంలోని రాజోలు పాఠశాల పదో తరగతి విద్యార్థి ధారావత్ శివ పాల్గొననున్నట్లు పాఠశాల హెచ్‌ఎం ఆళ్ల రవికుమార్ తెలిపారు. ఈనెల 4వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ఇంగ్లిష్ మీడియం విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు పేర్కొన్నారు. గైడ్ టీచర్ ఎం.కిషన్ అభినందించారు.

పాఠశాల అభివృద్ధికి జీవితకాల వితరణ


వితరణ పత్రాన్ని హెచ్‌ఎంకు అందజేస్తున్న దాత కుటుంబసభ్యులు

కురవి, జనవరి 20: మండలంలోని సూదనపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన దాత కన్నెగంటి వెంకటరమణ సోమవారం రూ.3,601 హెచ్‌ఎం ధారావత్ వెంకన్నకు అందించారు. తన తల్లిదండ్రులు కన్నెగంటి వీరభద్రయ్య, సౌభాగ్యమ్మ, బాబాయి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కన్నెగంటి బద్రీ నారాయణ జ్ఞాపకార్థం ఏటా రూ.3,601 అందించనున్నట్లు తెలిపారు. ఈమేరకు జీవితకాల దాత వితరణ పత్రాన్ని హెచ్‌ఎంకు అందజేశారు. ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, సారంగం, బాలరాజు, అంజద్‌పాషా, శుభ, ప్రగతి, సరోజ, కన్నెగంటి వెంకటరమణ, పద్మావతి, వీరవెంకట రాజేశ్ పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సింహులపేట, జనవరి 20: రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమవారం తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకుడు బండి రమేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం అర్హులందరికీ రేషన్‌కార్డులు అందించాలని, భూమిలేని కూలీలకు రూ.12వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, నాగన్న, శ్రీశైలం, మధార్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యమివ్వాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రాధాన్యమివ్వాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో అలివేలుకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ కులాంతర వివాహాలు చేసుకున్న వారిని ప్రభుత్వం గుర్తించి వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ చేయాలని, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు వర్తింజేయాని కోరారు. రాగం రాంబాబు, యాకయ్య, సుభాష్, సురేష్, భార్గవి పాల్గొన్నారు.

నేషనల్ ప్రోగ్రాంలో మరిపెడ టీచర్

మరిపెడ, జనవరి 20: నేషనల్ ఎడ్యుకేషనల్ ప్రోగ్రాం 2020లో భాగంగా న్యూ డిల్లీలో సోమవారం ప్రారంభమైన ఇన్ సర్వీస్ ట్రైనింగ్ సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ అండ్ ట్రైనింగ్‌లో మరిపెడ మోడల్‌స్కూల్ టీచర్ ఆంటోజీ డిసౌజా పాల్గొన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఉద్యమం, బతుకమ్మ, బోనాల విశిష్టతపై ప్రసంగించారు. 9రాష్ట్రాలకు చెందిన 116 ఉపాధ్యాయులు హాజరు కాగా, రాష్ట్రం నుంచి పాల్గొన్న 10 మందిలో ఈయన ఒకరు. బతుకమ్మ, బోనాలు, పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు.

ఆడిటోరియం నిర్మాణానికి స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, జనవరి 20: పట్టణంలో ఆడిటోరియం నిర్మాణానికి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి సోమవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రూ.5.25కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఆడిటోరియం నిర్మించనున్నట్లు చెప్పారు. పట్టణ ప్రజలు సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రజావసరాల కోస ఆడిటోరియం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్‌రెడ్డి, మండల, పట్టణ మండల అధ్యక్షులు సంతోష్, రాజశేఖర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★ వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ లో పనిచేయుటకు కంప్యూటర్ MS OFFICE, WORD, EXCEL ఆపరేటింగ్ లో డిగ్రీ అర్హతతో తెలుగు & ఇంగ్లీష్ TYPE Writing లో అనుభవం కలిగిన మహిళలు/ పురుష అభ్యర్థులు మరియు ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్ అర్జెంటుగా కావలెను. సంప్ర :9866160555

NTW-326584

WANTED

★MEDICAL SHOP STAFF (Exp.), System Operators (Exp.), Hospital Administrators (Exp.), LAB Technicians (Exp.), OT-Technicians (Exp.) Required for Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. Cont: Time 12 to 2 PM.

NTW-467

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నేడు 'డయల్ యువర్ డీఎం'

తొర్రూరు, జనవరి 20: డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు ఆర్టీసీ తొర్రూరు డిపో మేనేజర్ వీ పద్మావతి ఓ ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని ఆయా రూట్లలో బస్సులు, బస్టాండ్‌లోని మౌలిక సదుపాయాలపై సెల్ నంబర్ 99592 26053కు ప్రయాణికులు ఫోన్ చేసి విలువైన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. మంగవారం సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈనెల 23న ఉద్యోగ మేళా

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : ఈనెల 23న సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మదార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్‌ఈసీ ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు పట్టణంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్‌సీఎల్ టెక్‌బీ సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాల విద్యార్థులు 60శాతం మార్కులతో, ఆధార్‌కార్డు, సంబంధిత సర్టిఫికెట్లు, ఒక ఫొటోతో రావాలని సూచించారు. మరింత సమాచారం కోసం 8341405102 సెల్ నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

సైబర్ మోసం.. రూ.95వేలు మాయం

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : సైబర్ మోసం సోమవారం జరిగింది. సీఐ పెండ్యాల దేవేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణ శివారు పత్తిపాకకు చెందిన ఓ వ్యక్తి సెల్ ఫోన్‌కు వచ్చిన కాల్ లిఫ్ట్ చేసి లింక్ ఓకే చేశాడు. దీంతో అతడి బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.95,100 కట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. వెంటనే పోలీసులను ఆశ్రయించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మూడు రోజుల పాటు క్రీడా పోటీలు

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : ఎస్పీ ఆఫీస్ పక్కనున్న గ్రౌండ్‌లో మూడు రోజులపాటు యాన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహించనున్నట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. సోమవారం ఎస్పీ హెడ్ క్వార్టర్‌లో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. క్యారమ్, చెస్, కబడ్డీ, బ్యాడ్మింటన్, క్రికెట్, మ్యూజికల్ చైర్స్, జంపింగ్, రన్నింగ్ పోటీలు ఉంటాయని వివరించారు. మంగళవారం ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

గార్ల, జనవరి 20: పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ఎస్సై రియాజ్ పాషా తెలిపిన వివరాల ప్రకారం.. బుద్దారం ఏరియాలో పెట్రోలింగ్ చేస్తుండగా బుద్దారం తండా సమీపంలో ఫ్లైవర్ బ్రిడ్జి కింద పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు పట్టుకున్నారు. వారిలో గుగులోత్ రమేశ్, బానోత్ పాండుకుమార్, భూక్యా సంతూలాల్, వాంకుడోత్ సురేశ్, వాంకుడోత్ సురేందర్, వాంకుడోత్ సంతోష్ ఉన్నారు. వారి వద్ద రూ.6,360 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

వేర్వేరు కారణాలతో నలుగురు మృతి

ప్రణయ్‌తేజ్(ఫైల్)

వినయ్ (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, జనవరి 20 : జిల్లాలో వేర్వేరు కారణాలలో నలుగురు మృతి చెందారు. కేసముద్రం మండలం ఉప్పరిపల్లికి చెందిన మోరపాక ఉపేందర్(35) హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులతో కలిసి సుతారి పనిచేస్తున్నాడు. కుటుంబ అవసరాల కోసం అప్పు చేశాడు. ఈనెల 11న మహబూబాబాద్ మండలం కొత్తరెడ్యాలలోని బంధువుల ఇంటికి వచ్చాడు. అదేరోజు సాయంత్రం పురుగులమందు తాగాడు. బంధువులు గమనించి ఏరియా హాస్పిటల్‌కు, అనంతరం వైద్యుల సూచన మేరకు వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతిచెందాడు. భార్య కల్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపికారెడ్డి పేర్కొన్నారు.

చికిత్సపొందుతూ బాలుడు..

మరిపెడ: మండలంలోని గుర్రప్పతండాలో బానోత్ ప్రణయ్ తేజ్(4) ఆదివారం ఇంటి ముందు ఆడుకుంటున్నాడు. రోడ్డుపై వెళ్తున్న ఎడ్ల బండికింద ప్రమాదవశాత్తు పడటంతో హుటాహుటిన మహబూబాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. చిక్సితపొందుతూ సోమవారం మృతిచెందినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై..

కురవి: రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలై చికిత్సపొందుతూ ఓ యువకుడు సోమవారం మృతిచెందాడు. ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నగూడూరు మండలం మంగోరిగూడెంకు చెందిన సడినం వినయ్(19) బైక్‌పై కందికొండ స్టేజీ నుంచి కురవి వైపు ఆదివారం రాత్రి వస్తున్నాడు. అయ్యగారిపల్లి వద్దకు రాగానే ముందు వెళ్తున్న మరో బైక్‌ను ఢీకొట్టగా వినయ్‌తోపాటు మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108లో మహబూబాబాద్ జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ వినయ్ మృతిచెందాడు. మృతుడి తండ్రి సడినం బాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తల్లి మందలించిందని విద్యార్థిని..

కురవి: తల్లి మందలించిందని ఓ విద్యార్థిని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నేరడ శివారు కాకులబోడుతండాకు చెందిన బానోత్ వెంకన్న, సరిత దంపతులకు తొమ్మిదో తరగతి చదువుతున్న కుమార్తె శ్రావణి(15), కుమారుడు ఉన్నారు. ఈనెల 17వ తేదీన అన్నం తిన్న తర్వాత పనిచేయడం లేదని కూతురును తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురై బాలిక ఇంట్లోని పురుగులమందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు బాలికను మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందింది. తండ్రి వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, జనవరి 20: మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు అనంతారంలో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే మురళీనాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు. వార్డు కౌన్సిలర్ కోడి నాగలక్ష్మీ శ్రీనివాస్, భరత్‌చంద్రరెడ్డి, మురళీధర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గరకపాటి సాయి పాల్గొన్నారు. కాగా, మండలంలోని చోక్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని మేగ్యాతండాలో డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. రాంరెడ్డి, భూక్యా సుందర్‌నాయక్, మురళీ, సురేష్, రమేశ్, బాలకిషన్, నరేందర్, శేఖర్, మాధవి పాల్గొన్నారు.

శారీరక శ్రమతోనే ఆరోగ్యం

శారీరక శ్రమ చేయటం వల్లే ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దైనందిత జీవితంలో ప్రతి ఒక్కరూ ఆటలు ఆడే అలవాటు పెంచుకోవాలని, శారీరక శ్రమ చేయని వారు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. రోజూ కొంత సమయాన్ని కేటాయించి క్రీడలు, వ్యాయామం చేయాలని సూచించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

కేసముద్రం, జనవరి 20: మండలంలోని ఇంటికన్నె గ్రామంలో కంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు ఘనపారపు సరిత- రమేశ్ దంపతులు ఆలయ కమిటీ బాధ్యులకు సోమవారం రూ.50,016 విరాళం అందజేశారు. పెదగాని వెంకన్న, కోతి వెంకటరమణ, ముంజ కుమారస్వామి, కారుపోతుల యాకయ్య, చిర్ర శ్రీధర్, బాలజగన్ గౌడ్, దొమ్మటి శ్రీకాంత్, గిరగాని శ్యామ్ ఉన్నారు.


విరాళం అందజేస్తున్న రమేశ్ - సరిత దంపతులు

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

మరిపెడ, జనవరి 20: సీపీఎం రాష్ట్ర మహాసభల పోస్టర్ సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. సంగారెడ్డిలో జరిగే బహిరంగసభను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి గుండాగాని మధుసూదన్ పిలుపునిచ్చారు. రాజన్న, రమేశ్, రాజశేఖర్, మాల్సూర్ పాల్గొన్నారు.